## డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ చేతుల మీదుగా "చకోర- లూనార్ లవ్ బర్డ్" మూవీ టైటిల్ మోషన్ పోస్టర్ రిలీజ్

### అక్టోబర్ 8న గ్రాండ్ థియేటర్ రిలీజ్ చేస్తున్న మూవీ

**జన తెలంగాణ సినిమా**

శ్రవణ్, మలైకా టి వాసుపల్ జంటగా నటిస్తున్న సినిమా "చకోర- లూనార్ లవ్ బర్డ్". ఈ చిత్రాన్ని వీఐపీ వింటేజ్ ఐకానిక్ పిక్చర్స్ సారథ్యంలో హై జాయ్ కమర్షియల్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ డా.చింతాడ హేమారావు నిర్మిస్తున్నారు. "చకోర- లూనార్ లవ్ బర్డ్" సినిమాతో ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ దగ్గర ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన మంగా శ్రీనివాస్ నూతన దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అక్టోబర్ 8న ఈ సినిమా గ్రాండ్ థియేటర్ రిలీజ్ కి రాబోతోంది.

"చకోర- లూనార్ లవ్ బర్డ్" సినిమా ఆడియోను ప్రముఖ ఆడియో లేబుల్ టి సిరీస్ రిలీజ్ చేయబోతోంది. ఇప్పటిదాకా తెలుగు తెరపై వచ్చిన ప్రేమ కథలకు భిన్నమైన లవ్ స్టోరీతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక కొత్త లవ్ ఫీల్ ను పంచనుంది. త్వరలో "చకోర- లూనార్ లవ్ బర్డ్" సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ వెల్లడించనున్నారు.

నటీనటులు - శ్రవణ్, మలైకా టి వాసుపల్, అనుష్క లూహార్, యామిని, ఎల్ బి శ్రీరామ్, సుమన్, బ్రహ్మాజీ, ఇంద్రజ, మణి చందన, నెల్లూరు సుదర్శన్, ప్రభావతి, మాధవి ప్రసాద్, జనార్దన్, ఆకెళ్ళ గోపాల కృష్ణ, వంగపండు,వంశీ, సుమంత్, భాను, సూర్య మాకిరెడ్డి, తదితరులు

టెక్నీషియన్స్

లొకేషన్స్ ᴕ ప్రమోషనల్ ఆఫీసర్ : సనపల చిన్నబాబు

క్యాషియర్ : హరీష్

లైన్ ప్రొడ్యూసర్: కపర్ది

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : లాలం కన్నాజీ



ఎస్ఎఫ్ఎక్స్ : రఘునాథ్ కేమిశెట్టి

వీఎఫ్ఎక్స్ : చందు ఆది

డీటీఎస్ సౌండ్ ఇంజనీర్ : రాధాకృష్ణ

పాటలు : రామ జోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్

యాక్షన్ కొరియోగ్రఫీ - రామ్ కిషన్

పీఆర్ఓ - సురేష్ (ఎస్ కే మీడియా)

ప్రొడక్షన్ డిజైనర్ - రామ్ చరణ్ తేజ్ లాభాని

డీవోపీ - రుప్ప గోపీకృష్ణ

ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్

మ్యూజిక్ డైరెక్టర్ - ప్రిన్స్ హెన్రీ

నిర్మాత - డా. చింతాడ హేమారావు

రచన, దర్శకత్వం - మంగా శ్రీనివాస్

## ప్రముఖ నటుడు, నిర్మాత జి.వి. నారాయణరావు గారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మెగాస్టార్ చిరంజీవి





**జన తెలంగాణ సినిమా**

ప్రముఖ నటుడు, నిర్మాత జి.వి. నారాయణరావు గారి పార్థివ దేహానికి మెగాస్టార్ చిరంజీవి గారు నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో జరిగిన అంత్యక్రియలకు హాజరైన చిరంజీవి గారు, నారాయణరావు గారితో తనకున్న అనుబంధాన్ని, ఆత్మీయ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి గారు మాట్లాడుతూ.. ఫిలిం ఇన్స్టిట్యూట్ రోజుల నుంచి మా ఇద్దరి పరిచయం. తను అప్పటికే ఇన్స్టిట్యూట్‌లో సీనియర్. మేము ట్రైనింగ్ అవుతున్నప్పుడు తను వచ్చి తన అనుభవాలను పంచుకునేవారు. అలా మాకు దగ్గరయ్యారు. ఇండస్ట్రీలో ఎవరికి వాళ్లం ఎదిగినప్పుడు, నాకు ఒక స్టార్ ఇమేజ్ వచ్చినప్పుడు "నేను నిర్మాతగా నిలబడాలనుకుంటున్నాను. నువ్వు సినిమాలు చేయాలని" అడిగారు. అలా ఆయన నిర్మాణంలో రెండు చిత్రాలు చేయడం జరిగింది. నా సినిమాల్లో తనకు నటుడిగా కూడా అవకాశాలు వచ్చేలా చేయడం జరిగింది. అలా మా అనుబంధం కొనసాగుతూ వచ్చింది.

యాదృచ్ఛికంగా ఒక పది రోజుల క్రితం "నేను ఒక సినిమా చేశాను. మంచు పల్లకి ఇన్స్పిరేషన్‌తో ఐదుగురు కుర్రవాళ్లు.. పెద్దవాళ్లు అయితే ఎలా ఉంటారో అనే కథతో ఒక సినిమా చేశాను. ట్రైలర్ లాంచ్ చేయాలి. మీ సహకారం ఉంటే అందరికీ బాగుంటుంది" అని అన్నారు. కచ్చితంగా చేస్తానని చెప్పాను. ఆ క్షణంలో ఇద్దరం కలిసి ఒక ఫోటో దిగుదాం రమ్మని అడిగారు. బహుశా తన ఆఖరి చిత్రం అదేనేమో. ఆ సమయంలో చాలా సేపు మాట్లాడుకున్నాము. ఆరోగ్యం గురించి జాగ్రత్త తీసుకోవాలని చెప్పాను. ఆ క్షణంలో తనకి ఆల్ ది బెస్ట్ చెప్పాను. కానీ అదే మాట శాశ్వతంగా గుడ్‌బై అవుతుందని అనుకోలేదు. ఎక్కడున్నా సరే నారాయణరావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు కూడా నా కుటుంబ సభ్యులే.. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

## మాస్ మహారాజా రవితేజ, వివేక్ ఆత్రేయ, లక్ష్మణ్, శ్రీని, బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ క్రేజీ కాంబినేషన్‌లో కొత్త సినిమా

**జన తెలంగాణ సినిమా**

'ఇరుముడి'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్న మాస్ మహారాజా రవితేజ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. 'సరిపోదా శనివారం'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న ట్యాలెంటెడ్ ఫిల్మ్‌మేకర్ వివేక్ ఆత్రేయతో రవితేజ జతకట్టనున్నారు. 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధిస్తూ, రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకెళ్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక వేడుకలో దర్శకుడు వివేక్ ఆత్రేయ, నిర్మాతలు లక్ష్మణ్, శ్రీని.. రవితేజను కలిసి బ్లాక్‌బస్టర్ విజయానికి అభినందనలు తెలిపారు.

రవితేజ, వివేక్ ఆత్రేయ, లక్ష్మణ్, శ్రీని, బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ కొత్త చిత్రం ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది.

రవితేజ, వివేక్ ఆత్రేయ కలయికలో రాబోతున్న ఈ సినిమా ప్రత్యేకమైన కాంబినేషన్‌గా నిలవనుంది. వివేక్ ఆత్రేయ తనదైన ట్రీట్‌మెంట్‌తో రూపొందించే ప్రపంచంలోకి రవితేజ అడుగుపెట్టడం ద్వారా సరికొత్త సినీ అనుభూతి అందించనున్నారు. రవితేజ ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్, లార్జర్-దేన్-లైఫ్ పర్సనాలిటీకి వివేక్ ఆత్రేయ స్టైల్ ప్రత్యేకంగా నిలవనుంది.

దర్శకుడు హసిత్ గోలితో రవితేజ చేయనున్న సినిమా పూర్తయిన



తర్వాత ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.

ఈ కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

నటీనటులు: రవితేజ

సాంకేతిక బృందం:

రచన ᴕ దర్శకత్వం: వివేక్ ఆత్రేయ

నిర్మాతలు: లక్ష్మణ్, శ్రీని

బ్యానర్: బ్రిడ్జ్ ప్రొడక్షన్స్

పీఆర్ఓ: వంశీ-శేఖర్

## హీరోయిన్ నిధి అగర్వాల్ చేతుల మీదుగా కొంపల్లిలో 'కలర్స్ 2.0' ప్రారంభం



**హైదరాబాద్ ఆగస్టు 28 జన తెలంగాణ**

ప్రముఖ హెల్త్ అండ్ వెల్‌నెస్ సంస్థ కలర్స్ హెల్త్‌కేర్ హైదరాబాద్‌లోని కొంపల్లిలో తన నూతన 'కలర్స్ 2.0' (ఖశీశ్రీశీతీం 2.0) వెల్‌నెస్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించింది. హీరోయిన్ నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై నూతన శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. ఈ రోజుల్లో సోషల్ మీడియా వల్ల అందంగా, ఫిట్‌గా కనిపించడం మరింత ముఖ్యాంశంగా మారింది. కలర్స్ 2.0 లో లేటెస్ట్ టెక్నాలజీ, కొత్త మెషిన్లు, నిపుణులైన డాక్టర్లు ఉన్నారు. ఇలాంటి మంచి వాతావరణంలో హెల్త్, డైటింగ్ పై శ్రద్ధ పెడితే మరింత మోటివేషన్ లభిస్తుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన వెల్‌నెస్ సదుపాయాలతో కలర్స్ 2.0 కొత్త కేంద్రాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. బరువు నిర్వహణతో పాటు చర్మం, జుట్టుకు సంబంధించిన సమస్యలకు నిపుణుల సేవలు అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి వారికి కలర్స్ హెల్త్‌కేర్ వంటి ప్రత్యేక వెల్‌నెస్ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అవసరమైన వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కలర్స్ హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కృష్ణ (ఖశీశ్రీశీతీం ఎముశ్రీష్ట్రఘ్మతీవ మీఘఋస్త్రఱఅస్త్ర ణఱతీవష్శీతీ ణతీ. ఎఱయిఖఎ ఖతీఱంష్ట్రఋఖ) మాట్లాడుతూ.. ప్రజల మారుతున్న జీవనశైలి, ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొంపల్లి కేంద్రాన్ని అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు వారి అవసరాలకు అనుగుణంగా మెరుగైన వెల్‌నెస్ సేవలను అందించడమే లక్ష్యమన్నారు.

కలర్స్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన (ఖశీశ్రీశీతీం ఎముశ్రీష్ట్రఘ్మతీవ జుఞవఎషబఱజవ ణఱతీవష్శీతీ ఎవఅఖ్ఘు ంష్ట్రఱఋఘుయఱ ఖబఱఋ) మాట్లాడుతూ.. కొంపల్లిలో ఏర్పాటు చేసిన నూతన కేంద్రం సంస్థకు 55వ శాఖ అని తెలిపారు. గత 23 సంవత్సరాలుగా కలర్స్ హెల్త్‌కేర్ వినియోగదారుల వివిధ అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తూ వస్తోందన్నారు. స్థానిక ప్రజల జీవనశైలి, ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక వెల్‌నెస్ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో కలర్స్ హెల్త్‌కేర్ శాఖలను వేగంగా విస్తరిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని కొంపల్లిలో మరో నూతన శాఖను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన మదురైలోనూ తాజా 'కలర్స్ 2.0' శాఖను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

కలర్స్ ఆపరేషన్స్ డైరెక్టర్ కృష్ణరాజ్ తుమ్మల (ాజూవతీష్ఱశీఅం ణఱతీవష్శీతీ ఖతీఱంష్ట్రఋఖ తీఘుయ౯బఎఘ్మశ్రీఖ) మాట్లాడుతూ.. కస్టమర్ల అభ్యర్థన మేరకే కొంపల్లిలో నూతన శాఖను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత 23 ఏళ్లుగా వెల్‌నెస్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సంస్థ నిరంతరం అప్‌డేట్ అవుతూ సేవలను మెరుగుపరుచుకుంటోందన్నారు. కస్టమర్ల సంతృప్తే



తమకు అత్యంత ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.

బరువు నిర్వహణతో పాటు వివిధ ఆరోగ్య, వెల్‌నెస్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలను అందిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా సమగ్ర డెర్మటాలజీ, వెల్‌నెస్ సేవలను అందించే సంస్థగా కలర్స్ హెల్త్‌కేర్ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. అర్హత కలిగిన డెర్మటాలజిస్టులు, ఆధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన సిబ్బంది సహకారంతో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ సేవలను మరింత మెరుగుపరుస్తున్నామని చెప్పారు.

కొంపల్లిలోని సుచిత్ర ఎక్స్ రోడ్స్‌లో, చెన్నై షాపింగ్ మాల్‌కు ఎదురుగా ఉన్న జూడియో భవనంలోని మూడో అంతస్తులో నూతన శాఖను పూర్తి స్థాయి సదుపాయాలతో ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రపంచ స్థాయి బరువు తగ్గింపు కార్యక్రమాలతో పాటు చర్మ సౌందర్యం, స్కిన్ ఎస్తెటిక్స్, హెయిర్ కేర్కు సంబంధించిన ఆధునిక చికిత్సలు, సేవలు అందుబాటులో ఉంటాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

ప్రజలకు ఆధునిక హెల్త్‌కేర్, వెల్‌నెస్, బ్యూటీ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని కలర్స్ హెల్త్‌కేర్ యాజమాన్యం పేర్కొంది.

ఈ సందర్భంగా కలర్స్ హెల్త్‌కేర్‌లో ట్రీట్‌మెంట్ తీసుకున్న పలువురు కస్టమర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. కలర్స్ అందిస్తున్న సేవలు, చికిత్సలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థలో చికిత్స తీసుకున్న అనంతరం తాము బరువు తగ్గినట్లు తెలిపారు. బరువు నిర్వహణతో పాటు సంబంధిత అవసరాలు ఉన్న వారు కలర్స్ హెల్త్‌కేర్ సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని 5ఎం మీడియా ఆధ్వర్యంలో నిర్వహించగా, జయదీప్ పర్యవేక్షించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక యువత, ప్రముఖులు, వెల్‌నెస్ రంగ నిపుణులు,

## అమెరికాలో తెలుగు యువతి హత్య.. ఆగ్రాలో నిందితుడి అరెస్ట్

అమెరికాలో తెలుగు యువతి నిఖిత హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు (చీఱఅఎష్ఘు +శీఎఱంష్ట్రుశ్రీఖ వీబతీఎవతీ ఝంవ)లో నిందితుడైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అర్జున్ శర్మ అరెస్టయ్యాడు. ఆగ్రాలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉన్న అతడిని తెలంగాణ లాలాగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపర్చారు. అనంతరం కోర్టు ఆదేశాలతో అతడిని తిహాడ్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అమెరికా అభ్యర్థన మేరకు అతడిని ఆ దేశానికి అప్పగించే ప్రక్రియ ప్రారంభించినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు.



హైదరాబాద్ (ఎఎవతీఖఝఎ)లోని లాలాగూడ విజయపురి కాలనీకి చెందిన ఆనంద్ కుమార్తె నిఖిత గొడిశాల(27) ఎంఎస్ చదివేందుకు నాలుగేళ్ల కిందట అమెరికాకు వెళ్లారు. ఈ క్రమంలో నిఖితతో అర్జున్‌కు పరిచయం అయింది. ఉద్యోగం పోయిందని చెప్పి నిఖిత, ఆమె కుటుంబం నుంచి భారీగా డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డబ్బులు తిరిగి ఇస్తానని నమ్మించి నిఖితను కొలంబియాలోని తన అపార్ట్‌మెంట్‌కు అర్జున్ పిలిపించాడు. అనంతరం కత్తితో దాడి చేసి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఏడాది జనవరి 1న నిఖిత కనిపించడం లేదంటూ మాజీ రూమ్మేట్ అర్జున్‌శర్మ అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి భారత్‌కు వచ్చేశాడు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు జనవరి 3న అతని అపార్టుమెంట్‌లో పరిశీలించగా నిఖిత మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు అమెరికా పోలీసులు తెలిపారు. గతేడాది డిసెంబరు 31నే ఆమె హత్య జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించి భారత్‌లోని నిఖిత కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. మరోవైపు, అర్జున్ దేశం విడిచి పారిపోయినట్లు గుర్తించిన అమెరికా పోలీసులు భారత అధికారులను సంప్రదించారు. భారత్‌కు వచ్చిన తర్వాత కూడా నిఖిత ఫోన్ నంబర్, డెబిట్ కార్డును ఉపయోగించి ఆమె ఖాతా నుంచి తన ఖాతాకు నగదు బదిలీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

### భారత సంతతి మహిళ నిర్బంధం కేసులో కీలక పురోగతి

కాగా.. తన కుమార్తె వద్ద అర్జున్ అప్పు చేశాడని, ఆ డబ్బులు ఇవ్వమని అడిగినందుకు హత్య చేశాడని నిఖిత తండ్రి ఆరోపించారు. దీనిపై హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే నిందితుడిపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టెక్నికల్ ఆధారాలతో అర్జున్ ఆగ్రాలో తల్లితో కలిసి తలదాచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎఫ్‌బీఐ, సీబీఐ, ఇంటర్‌పోల్, దిల్లీ అధికారులతో లాలాగూడ పోలీసులు సమన్వయం చేసుకుని లాలాగూడ పోలీసులు అరెస్టు చేశారు.

